దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి: 3 | సంచిక : 211 | గురువారం 06. 8. 2026 | ఎడిటర్ వేముల అయోధ్య రాములు | పేజీలు 4 | వెల: 5.00

## గ్లోబల్ సమ్మిట్‌కు విస్తృత ఏర్పాట్లు చేయాలి

హైదరాబాద్ వేదికగా డిసెంబర్‌లో నిర్వహించనున్న "తెలంగాణ రైజింగ్--2026" గ్లోబల్ సమ్మిట్ విజయవంతమయ్యేలా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. బుధవారం సచివాలయంలో గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. తెలంగాణ రైజింగ్--2047 లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను ఆకర్షించేందుకు జాతీయ, అంతర్జాతీయ సంస్థల సహకారం అవసరమన్నారు. రాష్ట్ర జీఎస్‌డీపీ వృద్ధికి గ్లోబల్ సమ్మిట్ కీలక వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. అభివృద్ధి, పెట్టుబడులు, పారిశ్రామిక వృద్ధి, మౌలిక సదుపాయాలు, నైపుణ్యాభివృద్ధి, ఆవిష్కరణలు, ఉపాధి కల్పన, సంక్షేమం వంటి రంగాల్లో తెలంగాణను దేశంలోనే అగ్రస్థానంలో నిలపాలనే లక్ష్యంతో ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్" కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ నిర్వహణకు భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ భవన సముదాయాలను వినియోగించుకోవాలని సూచించారు. రోడ్లు, విద్యుత్, తాగునీటి సరఫరా తదితర మౌలిక సదుపాయాల పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. పెట్టుబడులను ఆకర్షణ, పారిశ్రామికాభివృద్ధిని మరింత వేగవంతం చేయడం, యువతకు నైపుణ్యాభివృద్ధి అవకాశాలను విస్తరించడం, ఉపాధి కల్పన, డిజిటల్ సేవలను సమర్థవంతంగా అందించడం వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు.



# తుమ్మిడిహెట్టికి అనుమతులు ఇప్పించండి..

- తెలంగాణ-మహారాష్ట్రల మధ్య సమావేశం ఏర్పాటు చేయండి
- జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ కు సీఎం రేవంత్ రెడ్డి వినతి
- పీఎంకు రాసిన లేఖ... పీఎంవో స్పందనపై చర్చ..
- చర్చల పక్రియ ప్రారంభిస్తామని కేంద్ర మంత్రి పాటిల్ హామీ

## జాతీయ రహదారులపై తగ్గిన ప్రమాదాలు

● దాదాపు 4 శాతం తగ్గిందన్న కేంద్రమంత్రి గడ్కరీ



**తొలి సమయం హైదరాబాద్**

జాతీయ రహదారులపై ప్రమాదాల తగ్గినట్లు కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. కోవిడ్ తర్వాత నేషనల్ హైవేలపై మరణాల సంఖ్య దాదాపు 4 శాతం తగ్గిందని బుధవారం పార్లమెంటులో వెల్లడించారు. హైవేలపై యాక్సిడెంట్స్ లలో చనిపోయే వారి సంఖ్య 2025లో 62 వేల 122 కు తగ్గినట్లు చెప్పారు. 2024లో 64 వేల 772 మంది రోడ్డు ప్రమాదాల్లో చనిపోతే.. 2023లో 63 వేల 112 మంది చనిపోయినట్లు తెలిపారు. ప్రతి ఏటా మరణాల సంఖ్య పెరుగుతూ వస్తుండేదని.. మిగతా 2లో



## తమిళనాట తొలి బడ్జెట్ ప్రవేశ పెట్టిన విజయ్ ప్రభుత్వం

- 'అన్నన్ సీర్ తిట్టమ్'నకు బడ్జెట్‌లో రూ.812 కోట్లు
- కేటాయింపు పథకం కింద వధువుకు 8 గ్రాముల బంగారం, ఒక పట్టుచీర



## తుమ్మడిహట్టి పెంపునకు ఒత్తడి తెండి

▶▶ మహారాష్ట్రను ఒప్పించే బాధ్యత తీసుకోండి ▶▶ కేంద్రమంత్రి సిఆర్ పాటిల్‌కు సిఎం రేవంత్ వినతి ▶▶ అటవీ పర్యావరణ అనుమతలుపై భూపేంద్రయాదవ్‌తో చర్చ ▶▶ ప్రధాని మోడీని తిడితే కేసు పెట్టామని వెల్లడి ▶▶ బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎందుకు పెట్టలేదని ప్రశ్న

**తొలి సమయం హైదరాబాద్**



## 15 ఏళ్ల బాలికతో బలవంతంగా క్షమాపణలు

- నిరసనకారుల ఇళ్లపైకి గూండాలను పంపారు
- మీడియా సమావేశంలో రాహుల్ ఆరోపణలు

**తొలి సమయం హైదరాబాద్**

నీట్ పేపర్ లీక్ వివాదంపై ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద యువత నిరసనలు తెలిపారు. అయితే, విద్యార్థుల్ని బలప్రయోగం, బెదిరింపులతో కేంద్రం అణచివేసిందని లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఆరోపించారు. మిగతా 2లో

## క్షుద్ర పూజలపై హరీష్ వివరణ ఇవ్వాలి

- లీగల్ నోటీసులకు తగిన సమయంలో జవాబిస్తా
- నిజామబాద్‌లో బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మహేశ్ గౌడ్

**తొలి సమయం హైదరాబాద్**



తమిళనాడు, కర్ణాటకల్లో చేసిన పూజలపై మాజీ మంత్రి హరీశ్‌రావు స్పష్టత ఇవ్వాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. పూజల వివరాలను మీడియాకు వెల్లడించకుండా ఎందుకు గోప్యంగా ఉంచారని ప్రశ్నించారు. తమవద్ద హరీస్ పూజలపై ఆధారాలు ఉన్నాయని అన్నారు. నిజామాబాద్‌లో టీఎన్జీవో ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల వేడుకలో ఆయన పాల్గొన్నారు. మిగతా 2లో



## హర్మ్యూజ్ తెరవకుంటే అంతే సంగతులు

- మరోమారు ఇరాన్‌కు ట్రంప్ ఘాటు హెచ్చరిక

**తొలి సమయం హైదరాబాద్**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌కు మరోసారి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. హర్మ్యూజ్ జలసంధిని సాధ్యమైనంత త్వరగా తెరవాలని, లేదంటే తీవ్రమైన దాడులు ఎదుర్కోవాల్సి ఉంటుందని వార్నింగ్ ఇచ్చారు. మిగతా 2లో

## అవసరమైతే వందసార్లయినా అరెస్ట్ అవుతా

- ఎవరి బెదిరింపులకు లొంగేది లేదు: ఉదయనిధి

**తొలి సమయం హైదరాబాద్**

సినీ నటి త్రిషా కృష్ణన్‌పై చేసిన వ్యాఖ్యల వివాదంలో అరెస్టయి, విడుదలైన.. డీఎంకే సీనియర్ నేత, తమిళనాడు ప్రతిపక్ష నాయకుడు ఉదయనిధి స్టాలిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. విడుదల అనంతరం తన తండ్రి, డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్‌తో ఉన్న ఫొటోను సోషల్ మీడియా 'ఎక్స్'లో షేర్ చేసిన ఆయన.. రాజకీయ ఒత్తిళ్లకు తాను భయపడబోనని స్పష్టం చేశారు.'నేను కలైంజర్ మనవడిని.. ఎంకే స్టాలిన్ కుమారుడిని.. డీఎంకే కార్యకర్తను. ఇలాంటి బెదిరింపులకు భయపడేది లేదు. రైతుల కోసం పోరాడే క్రమంలో ఒక్కసారి కాదు.. అవసరమైతే వందసార్లు అరెస్ట్ అయ్యేందుకైనా సిద్ధమే. మిగతా 2లో





## సూక్ష్మ స్థాయి ప్రణాళిక ద్వారా విశాఖ రీజియన్ అభివృద్ధి

- వివిధ రంగాల్లో కీలకమైన ప్రాజెక్టులకు ప్రణాళిక - రూ.9.50 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించేలా చర్యలు- విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధి ప్రణాళికలపై చంద్రబాబు

**తొలి సమయం హైదరాబాద్**

సూక్ష్మ స్థాయి ప్రణాళిక ద్వారా విశాఖ రీజియన్ మొత్తం అభివృద్ధి చేయాలన్నదే వీఈఆర్ విశాఖ ఎకనామిక్ రీజియన్ ప్రాజెక్టు లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.బుధవారం విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధి ప్రణాళికలపై అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. మిగతా 2లో

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



**తొలి సమయం, ఇల్లందు;ఆగస్టు, 05:**
ఇల్లందు మండలం బాలాజీనగర్ గ్రామపంచాయతీలో ఎమ్మెల్యే కోరం కనకయ్య పర్యటించి ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ అర్హులైన పేదలకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడంలో వెనుకాడడం లేదన్నారు. పేదలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మండల రాంమహేష్, సర్పంచుల సంఘం గౌరవ అధ్యక్షురాలు పాయం స్వాతి, దిశ కమిటీ సభ్యురాలు బానోత్ శారద, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పులి సైదులు, సర్పంచ్ ఈసం బాలకృష్ణ, నాయకులు కాకటి భార్గవ్, కల్తీ పద్మ, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి.

**ఎ.ఐ .టి .ఎఫ్.**



**తొలి సమయం,ఇల్లందు;ఆగస్టు, 05:**
ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగస్టు 9న ఇల్లందులో నిర్వహించనున్న ర్యాలీ, బహిరంగ సభను విజయవంతం చేయాలని అల్ ఇండియా ట్రైబల్ ఫోరమ్ (ఎ ఐ పి ఎఫ్) నాయకులు ఆదివాసీ, గిరిజన ప్రజలకు పిలుపునిచ్చారు.ఇల్లందు మండలం రొంపేడ్ గ్రామంలో బుధవారం నిర్వహించిన ఎ.ఐ.టి.ఎఫ్ జిల్లా కమిటీ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ సూర్నపాక నాగేశ్వరరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ మోకాళ్ల రమేష్ పాల్గొని మాట్లాడారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఇల్లందులో భారీ ర్యాలీ, సభ నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి వేలాదిమంది ఆదివాసీ, గిరిజనులు స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గిరిజనుల హక్కులను పరిరక్షించే చట్టాలను పటిష్ఠంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. 1/70 చట్టం, జీఓ నెం. 3, పీసా చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే గిరిజనుల హక్కులకు భంగం కలిగించే చర్యలను ఆదివాసీ ప్రజలు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ప్రతి గిరిజన గ్రామంలో ఘనంగా నిర్వహించాలని, ఆగస్టు 9న ఇల్లందులో జరిగే ర్యాలీ, సభలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## హరీష్ రావుపై కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలు ఖండనీయం.

**అజ్మీరా బావ్ సింగ్ నాయక్.**



**తొలి సమయం,ఇల్లందు; ఆగస్టు, 05:**
మాజీ మంత్రి హరీష్ రావుపై కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు అజ్మీరా బావ్ సింగ్ నాయక్ విమర్శించారు. మహేష్ కుమార్ గౌడ్, అద్దంకి దయాకర్, సామా రామ్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేవతారాధన, యాగాలు, పూజలను రాజకీయాలకు ముడిపెట్టి వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. సనాతన ధర్మం, శివతత్వం, పార్వతీమాత ఆరాధన వంటి విశ్వాసాలను అవమానించేలా మాట్లాడటం తగదని అన్నారు. కాంగ్రెస్ అగ్రనేతలు కూడా వివిధ దేవాల యాలను సందర్శిస్తూ పూజలు నిర్వహిస్తుంటారని, అలాంటప్పుడు ఇతరుల ఆధ్యాత్మిక కార్యక్రమాలపై విమర్శలు చేయడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ భవన్‌లో చండీయాగం నిర్వహించిందని, రాష్ట్రం ఏర్పడిన అనంతరం తెలంగాణతో పాటు దేశం సస్యశ్యామలం కావాలని ఆయుత చండీయాగం నిర్వహించిందని గుర్తు చేశారు. ప్రజల సంక్షేమం, శాంతి, సుభిక్షం కోసం మాత్రమే యజ్ఞాలు, యాగాలు నిర్వహించామని, ప్రజలకు హాని కలగాలని కోరుకునే ఆలోచన బీఆర్ఎస్‌కు ఎప్పుడూ లేదని అన్నారు. గత రెండేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వంలో చోటుచేసుకుంటున్న అవినీతి, రైతు సమస్యలు, పంట కొనుగోళ్లు, ఫీజు రీయింబర్స్మెంట్, పెన్షన్లు, రైతు బంధు తదితర అంశాలపై మాజీ మంత్రి హరీష్ రావు ప్రజా వేదికలు, మీడియా సమావేశాల ద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయనపై బురద జల్లే ఉద్దేశంతోనే కాంగ్రెస్ నాయకులు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు తమ వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని మాజీ మంత్రి హరీష్ రావుకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో చట్టపరంగానే కాకుండా ప్రజాక్షేత్రంలో కూడా తగిన సమాధానం ఇస్తామని హెచ్చరించారు.

## ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా



**తొలి సమయం; కేసముద్రం/ (మహబూబాబాద్), ఆగస్టు 5:**
తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా బుధవారం ఉప్పరపల్లి గ్రామ అంగన్వాడీ కేంద్రం లో తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏ సి డి పి ఓ కె.కమలాదేవి ముర్రుపాల ప్రాముఖ్యత గురించి వివరించారు.తల్లిపాలు బిడ్డకు మొదటి టీకా అని,ఇది సంపూర్ణ ఆహారం అని తెలిపారు. బిడ్డ పుట్టిన గంటలోపు వెంటనే తల్లి పాలు ఇవ్వడం ప్రారంభించాలన్నారు.6 నెలలు తల్లి పాలు ఇవ్వడం వల్ల వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందన్నారు. శిశువు ఆరోగ్యాంగా ఎదుగుతుందని, అలాగే తల్లి ఆరోగ్యానికి కూడ అనేక ప్రయోజనాలు కలుగుతాయనీ ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలకు, మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో సూపెర్వైజర్ బి.జ్యోతి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు చంద్రశేఖర్, సర్పంచ్ సునీత కుమస్వామి. ఏ డబ్ల్యుటి కే.యశోద, పి. పద్మ.యం. సరిత,బి.సునీత మరియు ఆరోగ్య సిబ్బంది,వార్డు సభ్యులు హాజరయ్యారు.

# మెగా రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య.

**ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపు.**



**తొలి సమయం, ఇల్లందు;ఆగస్టు, 05:**
ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడేందుకు రక్తదానం చేయడం ప్రతి ఒక్కరి నైతిక బాధ్యత అని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. రక్తదానం ద్వారా ఎంతోమంది ప్రాణాలను రక్షించవచ్చని, ఇది అత్యున్నత సామాజిక సేవ అని పేర్కొన్నారు.బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రక్తదానంపై ప్రజల్లో ఉన్న అపోహలను వీడి స్వచ్ఛందంగా ముందుకు రావాలని సూచించారు. రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యానికి ఎలాంటి హాని ఉండదని, కొత్త రక్తం ఉత్పత్తికి దోహదపడుతుందని చెప్పారు.రోడ్డు ప్రమాదాలు, ప్రసవాలు, శస్త్రచికిత్సలు వంటి అత్యవసర పరిస్థితుల్లో రక్తం ఎంతో అవసరమవుతుందని, ఒక వ్యక్తి చేసే రక్తదానం ముగ్గురు ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి యువకుడు సంవత్సరానికి కనీసం రెండుసార్లు రక్తదానం చేయాలని, రక్తదానం ద్వారా మరొకరికి జీవితం అందించిన సంతృప్తి లభిస్తుందని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛంద రక్తదాతలుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో ఎమ్మెల్యే కోరం కనకయ్య మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకన్నబాబు, సీఐ తాటిపాముల సురేష్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, ఆసుపత్రి సూపరింటెండెంట్ చంద్రశేఖర్, మున్సిపల్ వైస్ చైర్మన్ పెండేల రాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బోళ్ళ సూర్యం, కౌన్సిలర్లు కొర్లపాటి శివకిరణ్, మెరుగు కార్తీక్, నీలపు రమేష్, చిల్లా విజయభారతి, నీరుడు ఉపేంద్ర, కో-ఆప్షన్ సభ్యుడు మడుగు సాంబమూర్తి, ఆసుపత్రి సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలను విజయవంతం చేయాలి

**టి. పి. టి. ఎఫ్.**






**తొలి సమయం, ఇల్లందు;ఆగస్టు 05:**
ఇల్లందు మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలల్లో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భూక్య వెంకట్రాం, ప్రధాన కార్యదర్శి పాయం సర్వేశ్వరరావు పాల్గొని ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా వారు టీపీటీఎఫ్ చరిత్ర, సంస్థ లక్ష్యాలను వివరించడంతో పాటు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ప్రస్తావించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టనున్న ఆందోళన కార్యక్రమాల్లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 7న నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలపాలని, ఆగస్టు 12, 13 తేదీల్లో మండల తహసీల్దార్ (ఎంఆర్వో)కు వినతిపత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. అలాగే ఆగస్టు 19న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నా, ఆగస్టు 29న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి నిరసన ప్రదర్శన, ర్యాలీల్లో ప్రతి ఉపాధ్యాయుడు పాల్గొనాలని కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉపాధ్యాయులకు రావాల్సిన పీఆర్సీ, డీఏలను ప్రభుత్వం ఇప్పటికీ ప్రకటించకపోవడం విచారకరమని అన్నారు. ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం జరిగే వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవుతూ నిరసన కొనసాగించాలని పిలుపునిచ్చారు.

## పెబ్బేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ




**తొలి సమయం పెబ్బేరు ఆగస్టు 5**
ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాల పంపిణీపెబ్బేరు: తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలను అందించడం అభినందనీయమని ప్రభుత్వ జూనియర్ కళాశాల పెబ్బేరు అధ్యాపక సిబ్బంది పేర్కొన్నారు. బుధవారం పెబ్బేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందించిన ఉచిత నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఇప్పటికే విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను కూడా అందించినట్లు కళాశాల సిబ్బంది తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు అడ్మిషన్ ఫీజు లేకపోవడంతో పాటు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు ఉచితంగా అందించడం వల్ల విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం గణనీయంగా తగ్గుతుందని వారు పేర్కొన్నారు .ప్రభుత్వం కల్పిస్తున్నఈసదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని విద్యలో ఉన్నతంగా రాణించాలని అధ్యాపకులు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యా సదుపాయాల కారణంగాపేద,మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఎంతో ప్రయోజనంచేకూరుతోందన్నారు.ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల పెబ్బేరు ప్రథమ సంవత్సరం ప్రవేశాల్లో విద్యార్థులు అధిక సంఖ్యలో చేరడం పట్ల కళాశాల అధ్యాపక, బోధనేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కళాశాలలపై విద్యార్థులు, తల్లిదండ్రుల్లో పెరుగుతున్న నమ్మకానికి ఇది నిదర్శనమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ ఓబుల్ రెడ్డి, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆగస్ట్ 29న రాష్ట్ర రాజధానిలో మహా ధర్నా

**ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి టి ఎస్ యు టి ఎఫ్ పోరాట కార్యక్రమాలు**




**తొలి సమయం పెబ్బేరు ఆగస్టు 5**
తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ ఫెడరేషన్( టీఎస్ యుటిఎఫ్) పెబ్బేరు మండల యూనియన్ సభ్యత్వ క్యాంపియన్ లో భాగంగా రెండు రోజుల పాటుజడ్పీ ,ఎంపీపీస్ ,మోడల్ స్కూల్ ,కేజీబీవీ తదితర అనేక పాఠశాలలను సందర్శించి విద్యారంగ సమస్యలు చర్చించి, వాటి పరిష్కారంకోసంఉపాధ్యాయులు యుటిఎఫ్ నాయకత్వంలో దశల వారి పోరాట కార్యక్రమంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తక్షణమే పి ఆర్ సి ప్రకటించాలని 6 పెండింగ్ డి ఎ లు విడుదల చేయాలని,సీపీస్ ఉద్యోగుల పెండింగ్ ఏరియర్స్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు.అలాగే గో నో 25 ను సవరించి ప్రాథమిక పాఠశాల లో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులను ఇవ్వాలని,40 మంది విద్యార్థులు ఉన్న పాఠశాల లో తరగతి కోక ఉపాధ్యాయుడిని నియమించాలని సూచించారు.సీపీస్ రద్దు చేసి ఒపీస్ ను పునరుద్ధరించాలన్నారు .మోడల్ స్కూల్ టీచర్స్ కు 010 హెడ్ ఆఫ్ అకౌంట్ ద్వారా వేతనాలు చెల్లించాలని కోరారు కేజీబీవీ ఉద్యోగులకు టైమ్ స్కేల్ ఇవ్వాలని, వారికి సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.మోడల్ స్కూల్, గురుకుల,కేజీబీవీ ఉపాధ్యాయుల కు హెల్త్ కార్డు లు వర్తింప చేయాలని విజ్ఞప్తి చేశారు.పై సమస్యల పరిష్కారానికి టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఆగస్టు 7 న పాఠశాల స్థాయిలో నిరసన, ఆగస్టు 12 ఓ 13 న మండల కేంద్రంలో వినతి పత్రాలు ఇవ్వడం, ఆగస్టు 19 న జిల్లా కేంద్రం లో ధర్నా చివరగా ఆగస్టు 29 న రాష్ట్ర రాజధాని లో మహాధర్నానిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ నిరసనలో వేలాది గా ఉపాధ్యాయులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తిమ్మప్ప, చెన్న కేశవ్, మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి నరసింహ, మండల కోశాధికారి శ్రీనివాసులు నాయకులు వెంకటేశ్వర్లు , సమీ, గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా గంట సంజీవ రెడ్డి జన్మదిన వేడుకలు

**తొలి సమయం; కేసముద్రం/ (మహబూబాబాద్), ఆగస్టు 5:**
కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ ఆవరణలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప్పసర్పంచ్ బానోత్ వెంకన్న,జిల్లా ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి,బండారు దయాకర్,మాజీ ఉపసర్పంచ్ పోలేపాక నాగరాజు,మాజీ సర్పంచ్ ముదిగిరి సాంబయ్య,కౌన్సిలర్ తరాల వీరేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ చిదూరాల వసంత రావు, ఎండి అయూబ్ ఖాన్,నాయకులు వోలం కృష్ణమూర్తి, కనుకుల రాంబాబు, బానోత్ బాధ్య,వల్లందస్ రవి,చిలువేరు సమ్మయ్య గౌడ్,గ్రామ పార్టీ అధ్యక్షులు పోలేపల్లి వెంకట్ రెడ్డి,నూకల వెంకటేశ్వర్లు,మాజీ ఉపసర్పంచ్ రఫీ,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అల్లం గణేష్ యాదవ్, ఎండి నవాజ్ అహ్మద్, తుంపిల వెంకన్న,మల్లారెడ్డి,శ్రీహరి,బాల, ఎండి తాజోద్దీన్,ఎండి రషీద్ ఖాన్, ముజ్జు షేక్, శ్రీరామ్ కిరణ్, కొల్లూరు శ్రీనివాస్,రాజులపాటి ఉప్పలయ్య,కళ్ళెం శ్రీనివాస్ రెడ్డి,బన్నిశెట్టి వెంకటేష్,తొడేటి దినేష్,ఉప్పునూతల శ్రీను,పని,కాట్రేవుల హరి కృష్ణ, ఎండి సమీర్,శశి,తరుణ్,తదితరులు ఉన్నారు.



## గ్రామపంచాయతీ కార్మికులం జైలు బరో కార్యక్రమంలో పాల్గొంటాం సిఐటి యు.



**తొలి సమయం, వనపర్తి ఆగస్ట్ 05**
పాన్గల్ మండల కేంద్రంలో ఎంపీడీవో కి గ్రామపంచాయతీ కార్మికులు జైలు భరో కార్యక్రమంలో పాల్గొంటామని ముందుగా నోటీస్ అందజేయడం జరిగింది,ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్యన్ రమేష్, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్రెడ్డి, సిఐటియు మండల కన్వీనర్ సూర్యవంశం రాములు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులు. సౌకర్యాలపై దాడి చేస్తూ యజమానులను ప్రయోజనం కలిగించే విధంగా 2025 నవంబర్ 21న నాలుగు లేబర్ కోడ్లను అమలులోకి తెచ్చింది, 29 కార్మిక చట్టాలను రద్దు చేసింది, వీటి వల్ల కార్మికులు, ఉద్యోగులపై పని భారం పెరుగుతుంది ఉన్నారు, జీతభత్యాలు పెరగవు, ఉద్యోగ భద్రత ఉండదు, సంక్షేమ పథకాలు అమలు నీరు గారుతుంది, వీటిని దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి, రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాయి అన్నారు, మాత్మ గాంధీ ఉపాధి హామీ పథకంలో మార్పులు చేశారు అని అన్నారు. దీనివల్ల వ్యవసాయ కార్మికుల ఉపాధి దెబ్బతింటుంది, నూతన విద్యా విధానం వల్ల విద్యారంగం పూర్తిస్థాయి కార్పొరేటీ కరుణ అవుతుందని అన్నారు, విద్యుత్ సవర్ణ బిల్లు వల్ల వినియోగదారులపై భారం పడుతుందని, ప్రభుత్వం విద్యుత్ రంగం ప్రైవేటు పరం అవుతుందని అన్నారు,రైతులుగిట్టుబాటు ధర ఇతర సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు, వీటన్నిటికీ నిరసనగా దేశవ్యాప్తంగా అన్ని కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు సంయుక్త కిషన్ మోర్చా ఆధ్వర్యంలో 2026 ఆగస్టు 10న జైలు బరో కార్యక్రమానికి పిలుపునిచ్చామని అన్నారు, దేశవ్యాప్తంగా కార్మికులు ఉద్యోగులు వివిధ స్కీములలో పనిచేస్తున్న అందరు పాల్గొని పిలుపునిచ్చారు, ఈ పిలుపులో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పాల్గొంటున్నామని తమరికి తెలియజేస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు జంగులయ్య సర్పంచ్, దేవేందర్, భీమయ్య, కమలాకర్, సుగ్రీవుడు, తిరుపతయ్య, రంగస్వామి, బాలస్వామి, చందు, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించిన సర్పంచ్ తొడుసు నాగార్జున్



**తొలి సమయం మహబూబాబాద్/ మరిపెడ/కురవి, ఆగస్టు 5:**
మహబూబాబాద్ జిల్లా కురవి మండలం కందికొండ గ్రామ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను గ్రామ సర్పంచ్ తొడుసు నాగార్జున్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా పరిశీలించి, ఆహార నాణ్యత, పరిశుభ్రత, వంటశాల నిర్వహణ, తాగునీటి సౌకర్యాలపై ఆరా తీశారు. పిల్లలకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, ప్రతి విద్యార్థికి ప్రభుత్వం సూచించిన మోతాదులోనే భోజనం అందేలా పాఠశాల సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఆహార తయారీ నుంచి వడ్డించే వరకు పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, వంటశాల, పాత్రలు, నిల్వ గది ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తు దృష్ట్యా మధ్యాహ్న భోజన పథకం అత్యంత కీలకమైందని పేర్కొన్న సర్పంచ్, ఆహార నాణ్యతలో ఎలాంటి రాజీ ఉండరాదన్నారు. పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న విద్యా, మౌలిక సదుపాయాల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకుని, అవసరమైన సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి విద్యార్థికి పూర్తిస్థాయిలో అందేలా గ్రామపంచాయతీ తరఫున నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని సర్పంచ్ తొడుసు నాగార్జున్ తెలిపారు.

## మున్సిపాలిటీలో కనీస రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు కూడా లేవని ఆవేదన

### మరిపెడ మున్సిపాలిటీ 5వ వార్డు బోడ అమృత్ నాయక్ తండా ప్రజల గోడు



**తొలి సమయంమహబూబాబాద్/మరిపెడ ఆగస్టు 5**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు బోడ అమృత్ నాయక్ తండాలో మౌలిక వసతులలేమితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా చిన్నారులు ప్రతిరోజూ బురద రోడ్లలో నడుచుకుంటూ పాఠశాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. వర్షం పడితే రోడ్లు పూర్తిగా బురదమయంగా మారడంతో విద్యార్థులు, వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పేరుకే మున్సిపాలిటీగా ఉన్నప్పటికీ తండాలో ఇప్పటికీ సరైన సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, వీధిలైట్లు వంటి కనీస మౌలిక సదుపాయాలు అందుబాటులో లేవని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. సమస్యలపై పలుమార్లు స్థానిక ప్రజాప్రతినిధులు, కింది స్థాయి నాయకుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు చేపట్టలేదని వారు అంటున్నారు. తండాలోని సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి, రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు వంటి మౌలిక వసతులను వెంటనే కల్పించేలా చర్యలు తీసుకోవాలి” అని తండా ప్రజలు విజ్ఞప్తి చేశారు. తండా అభివృద్ధిపై అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించి ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

## అమెరికా బాల్టిమోర్‌లో ఘనంగా శివపార్వతుల కళ్యాణం

### పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి

**తొలి సమయం - తొర్రూరు ఆగస్టు 05;**
అమెరికాలోని మేరీల్యాండ్ రాష్ట్రం బాల్టిమోర్ నగరంలో ప్రవాస తెలుగు ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించిన శివపార్వతుల కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక వేడుకకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క తన సతీమణితో కలిసి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి కూడా ఉప ముఖ్యమంత్రి దంపతులతో కలిసి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని శివపార్వతుల ఆశీస్సులు పొందారు. కళ్యాణం అనంతరం ఆలయ నిర్వాహకులు, ప్రవాస తెలుగు భక్తులతో నాయకులు ముచ్చటించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని భగవంతుడిని ప్రార్థించారు. భక్తి, ఆధ్యాత్మికత, తెలుగు సంప్రదాయాల సమ్మేళనంగా జరిగిన ఈ కార్యక్రమం ప్రవాస



తెలుగు ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. వేడుకలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పాఠశాల నూతన భవనం ప్రారంభించిన డీఈవో సత్యనారాయణమూర్తి

**తొలి సమయం; కేసముద్రం/ (మహబూబాబాద్), ఆగస్టు 5:**
కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో బ్రహ్మంగారి గుడి తండ ప్రాథమిక పాఠశాల రేకుల షెడ్డు లో ఉన్న పాఠశాలను 25 ఏళ్ల గా ఉన్న సమస్యను ప్రత్యేక చొరవ తీసుకొని అద్దె భవనం సమకూర్చి ప్రతినెల జిల్లా విద్యాశాఖనే అద్దె కట్టడం జరుగుతు ందని విద్యాశాఖ అధికారి డీఈవో సత్యనారాయణమూర్తి ఉన్నారు. కేసముద్రం బ్రహ్మంగారి గుడి తండా లోని ప్రాథమిక పాఠశాలను నూతన అద్దె భవనంలోకి పాఠశాలను మార్చడం జరిగింది. ఈ సందర్భంగా డీఈవో బుధవారం రిబ్బన్ కట్ చేసి పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించి వారు మాట్లాడుతూ పిల్లలకు విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలు ఎదగాలని అదేవిధంగా ఉపాధ్యాయులకు విద్యా బోధన కు సహకరించి ఉపాధ్యాయులకు పేరు తేవాలని పేర్కొన్నారు. అనంతరం డీఈవో సత్యనారాయణమూర్తిని ఉపాధ్యాయుల సమక్షంలో శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీఈవో



సత్య నారాయణమూర్తి, డీఎస్ఓ అప్పారావు, ఏ ఎం ఓ వెంకటేశ్వర్లు, ఎంఈఓ కాలేరు యాదగిరి, కాంప్లెక్స్ హెచ్ఎం చంద్రశేఖర్,పాఠశాల ఉపాధ్యాయులు,శ్రీశైలం,సంతోష్ మాజీ వార్డ్ మెంబర్ బాలు విద్యార్థినిలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## గంటా జన్మదినం సందర్భంగా విద్యార్థులకు పలకలు,పండ్ల పంపిణీ

**తొలి సమయం; కేసముద్రం/ (మహబూబాబాద్), ఆగస్టు 5:**
కేసముద్రం మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంటా సంజీవ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని, ఆయనపై అభిమానంతో కందిపాటి నాగరాజు కల్వల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ,ప్రీ-ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు పలకలు మరియు పండ్లను పంపిణీ చేశారు. చిన్నారుల విద్యాభివృద్ధికి,వారి ఆరోగ్యానికి దోహదపడే ఈ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేల్పుల సుజాత రామచందర్, పంచాయతీ కార్యదర్శి సాదుల మనోజ్,ఉప సర్పంచ్ పెదగోని రవి, రావుల మురళి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్, కళ్ళెం వీరా రెడ్డి, వార్డు సభ్యులు గండి శ్రీనివాస్, బాలకృష్ణ రెడ్డి, రాంమోహన్ రెడ్డి,జయందర్ రెడ్డి,యుగేందర్,నాగయ్య,అంగన్‌వాడీ టీచర్లు, హెల్త్ ఆఫీసర్లు, ఆశా వర్కర్లు,యువజన సభ్యులు అనూఫ్, రత్నం,గణేష్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా



పలువురు మాట్లాడుతూ, సమాజ సేవా కార్యక్రమాల ద్వారా చిన్నారులకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని,ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని కొనసాగాలని ఆకాంక్షించారు.

## సామాజిక సేవతో సర్పంచ్ భర్త సంపత్ జన్మదిన వేడుకలు

### --కిష్టాపురంలో మొక్కలు నాటుడు, హెల్మెట్ల పంపిణీ,సీసీ కెమెరాల ప్రారంభం

**తొలి సమయం - తొర్రూరు ఆగస్టు 05**
తొర్రూరు మండలం కిష్టాపురం గ్రామ సర్పంచ్ నకిరేకంటి మాధవి భర్త నకిరేకంటి సంపత్ జన్మదిన వేడుకలను గ్రామస్తులు సామాజిక సేవా కార్యక్రమాలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తొర్రూరు ఎస్సై మహేందర్ రెడ్డి, విశిష్ట అతిథిగా తొర్రూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కన్న మహబూబ్ రెడ్డి హాజరయ్యారు. జన్మదిన వేడుకల సందర్భంగా అతిథులు సంపత్ ని శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామంలో మొక్కలు నాటు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు ఉచితంగా హెల్మెట్ల



పంపిణీ చేశారు. గ్రామ రక్షణ కోసం సీసీ కెమెరాలను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం ఎస్సై తో పాటు గ్రామస్తులందరూ హెల్మెట్లు ధరించి గ్రామంలో ర్యాలీ నిర్వహించి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నకిరేకంటి సుజాత సుధాకర్, మాజీ సర్పంచ్ రావుల



వెంకటరెడ్డి, పంచాయతీ కార్యదర్శి పులి శోభ, కాంగ్రెస్ నాయకులు వెన్నం సోమిరెడ్డి, మహంకాళి సంపత్, యర్రం రాజు యాదవ్ తో పాటు గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు సీఐ దిశానిర్దేశం.. క్రమశిక్షణతోనే విజయ శిఖరాలు

**తొలి సమయం కొత్తగూడ 05 జూలై 2026**
కొత్తగూడ మండలం పొగుళ్లపల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో గూడూరు సీఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సీఐ మాట్లాడుతూ, క్రమశిక్షణే విజయానికి తొలి మెట్టు అని, సమయపాలన పాటిస్తూ స్పష్టమైన లక్ష్యంతో చదివితే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని సూచించారు. విద్యార్థులు సోషల్ మీడియాను అవసరమైన మేరకే వినియోగించాలని, సైబర్ నేరాలు,





ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ లింకుల పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. అలాగే మాదకద్రవ్యాలు, ఇతర చెడు అలవాట్లకు పూర్తిగా దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. సమాజానికి బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చిన సీఐ, చట్టవ్యతిరేక కార్యకలాపాలు, బాల్య వివాహాలు, డ్రగ్స్ విక్రయం వంటి ఘటనలు ఎక్కడైనా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అనంతరం సీఐ విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసి, వారి భవిష్యత్తు లక్ష్యాలు, చదువుపై ఆత్మీయంగా ముచ్చటించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తూ వారికి విలువైన సూచనలు అందించి, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో చైతన్యం నింపడంతో పాటు వారి భవిష్యత్తు లక్ష్యాల సాధనకు స్ఫూర్తినిచ్చింది.

# తొర్రూరులో ఘనంగా బోనాల వేడుకలు

## ముత్యాలమ్మకు బోనం సమర్పించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొలి సమయం తొర్రూరు ఆగస్టు 05**

బోనాల పండుగ సందర్భంగా తొర్రూరు పట్టణంలోని శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయంలో నిర్వహించిన బోనాల మహోత్సవాల్లో పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. సంప్రదాయ వస్త్రధారణలో అమ్మవారికి బోనం సమర్పించిన ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి సన్నిధిలో పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, రైతులకు సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పండాలని, యువతకు ఉపాధి అవకాశాలు పెరగాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసేవతో ముందుకు సాగాలని, పాలకుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అమ్మవారిని వేడుకున్నారు.ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ బోనాలు తెలంగాణ సంస్కృతికి ప్రతీక. ప్రజల ఆశీస్సులు, అమ్మవారి కృపతో పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధే నా ప్రధాన లక్ష్యం అని అన్నారు. రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం, సాగునీరు, మహిళా సంక్షేమం, యువత ఉపాధి వంటి అన్ని రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని, నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిద్దుతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్, వైస్ చైర్మన్ సోమా రజిని రాజశేఖర్, పట్టణ అధ్యక్షులు ముద్దసాని సురేష్, మండల అధ్యక్షులు రవీంద్ర చారి, మాజీ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య తో పాటు వార్డు కౌనిసలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# వైరం మరిచి.. అమ్మ మనసు చాటి..!

- **పిల్లి పిల్లకు పాలిచ్చి మాతృత్వాన్ని చాటిన శునకం**
- **పొగుళ్లపల్లిలో హృదయాలను కదిలించిన అరుదైన ఘటన**

**తొలి సమయం కొత్తగూడ 05 జూలై 2026**

సహజంగా పిల్లి--శునకం అంటే బద్ధ శత్రువులుగా భావిస్తారు. అయితే ప్రేమ, మాతృత్వం ముందు వైరం కూడా తలవంచుతుందనే విషయాన్ని మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం పొగుళ్లపల్లి గ్రామంలో చోటుచేసుకున్న ఓ అరుదైన ఘటన మరోసారి నిరూపించింది. పేగు బంధం లేకపోయినా ప్రేమ బంధం ఎంత గొప్పదో చాటిచెప్పిన ఈ ఘటన స్థానికులను భావోద్వేగానికి గురిచేయడంతో పాటు సామాజిక మాధ్యమాల్లోనూ







అందరి మనసులను హత్తుకుంటోంది.గ్రామంలో తల్లి పిల్లి కనిపించకపోవడంతో ఆకలితో అలమటిస్తున్న ఓ చిన్న పిల్లి పిల్ల పాల కోసం అటూ ఇటూ తిరుగుతూ తల్లిని వెతుకుతోంది. ఆకలితో బిక్కుబిక్కుమంటూ తిరుగుతున్న ఆ చిన్నారి జీవిని చూసిన ఓ శునకం ఆశ్చర్యకరంగా దానిపై మాతృత్వాన్ని కనబరిచింది. తన సొంత పిల్లలను ఎలా దగ్గరకు తీసుకుంటుందో అదే విధంగా ఆ పిల్లి పిల్లను కూడా ప్రేమగా చేరదీసి పాలు తాగేలా అవకాశం కల్పించింది.పిల్లి పిల్ల కూడా ఎలాంటి భయం లేకుండా శునకం ఒడిలో చేరి పాలు తాగడం, అనంతరం దానితో ఆడుకోవడం చూసిన గ్రామస్తులు ఆశ్చర్యంతో పాటు భావోద్వేగానికి గురయ్యారు. సహజంగా ఒకదానిని మరొకటి తరుముకునే ఈ రెండు జంతువులు తల్లి--బిడ్డల్లా కలిసిమెలిసి ఉండటం అందరినీ ఆకట్టుకుంది.ఈ హృద్యమైన దృశ్యాలను పలువురు స్థానికులు తమ సెల్‌ఫోన్లలో చిత్రీకరించి సామాజిక మాధ్యమాల్లో పంచుకోవడంతో అవి వేగంగా వైరల్ అవుతున్నాయి. వీడియోను వీక్షించిన నెటిజన్లు శునకం చూపిన మాతృత్వంపై ప్రశంసలు కురిపిస్తూ, "ప్రేమకు జాతి లేదు... మాతృత్వానికి హద్దులు లేవు", "మనుషులకు కూడా ఆదర్శంగా నిలిచే సంఘటన" అంటూ స్పందిస్తున్నారు.ఈ అరుదైన ఘటన మరోసారి ఒక గొప్ప సందేశాన్ని చాటిచెప్పింది. ప్రేమ, ఆప్యాయత, మాతృత్వం అనేవి రక్త సంబంధాలకు మాత్రమే పరిమితం కావని, అవసరంలో ఉన్న ప్రాణిని ఆదుకోవాలనే తపనే నిజమైన బంధమని ఈ సంఘటన స్పష్టం చేసింది. పొగుళ్లపల్లిలో చోటుచేసుకున్న ఈ హృదయాన్ని హత్తుకునే దృశ్యం చూసిన ప్రతి ఒక్కరి హృదయంలో చెరగని ముద్ర వేసింది.

# ఏకలవ్య పాఠశాలలో యూత్ కాంగ్రెస్ నాయకుల తనిఖీ..

## విద్యార్థుల సమస్యలపై ఆరా

**తొలి సమయం కొత్తగూడ 05 జూలై 2026**

కొత్తగూడ మండలం పొగుళ్లపల్లి గ్రామంలోని ఏకలవ్య నమూనా నివాస పాఠశాల (జువీ=హా)ను మండల యూత్ కాంగ్రెస్ నాయకులు బుధవారం సందర్శించి తనిఖీ నిర్వహించారు.

తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బానోత్ రూపుసింగ్ సూచనలతో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చొప్పరి కుమార్ నాయకత్వంలో ఈ పర్యటన చేపట్టారు.ఇటీవల పాఠశాలలో చోటుచేసుకున్న వివిధ సంఘటనలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిజ నిర్ధారణలో భాగంగా నాయకులు పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న భోజనం నాణ్యత, వసతి గృహాల పరిశుభ్రత, తాగునీరు, మౌలిక సదుపాయాలు, విద్యాబోధన తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.పాఠశాల పరిసరాలను పరిశీలించిన నాయకులు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత ఉపాధ్యాయులు, అధికారులను కోరారు.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చొప్పరి కుమార్ మాట్లాడుతూ, గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించడమే మంత్రి సీతక్క ప్రధాన లక్ష్యమని



అన్నారు. పాఠశాలలో ఉన్న లోపాలు, సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థుల సంక్షేమం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్నీ సహించబోమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు నోముల ప్రశాంత్, వల్లెపు రంజిత్, బోయినేని ప్రశాంత్ రెడ్డి, కుంజా రాకేష్, కుమ్మరిగూడి సునీల్, శేఖర్, యాదగిరి కిరణ్, పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జవహర్ నగర్ డంపింగ్ యార్డ్‌కు శాశ్వత పరిష్కారం చూపాలి: ఎంపీ ఈటల రాజేందర్

మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలోని జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్యకు వెంటనే శాశ్వత పరిష్కారం చూపాలని కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌ను మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ విజ్ఞప్తి చేశారు. బుధవారం పార్లమెంట్ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడిన ఆయన, హైదరాబాద్ జనాభా పెరిగినా నిత్యం వచ్చే 10 వేల మెట్రిక్ టన్నుల చెత్తను ఆ ఒక్క ప్రాంతంలోనే వేయడం వల్ల 40 కిలోమీటర్ల పరిధిలోని ప్రజలు తీవ్ర ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జవహర్ నగర్‌లో చెత్త వేయడం నిలిపివేసి 'జీరో పొల్యూషన్' పద్ధతిలో రీసైక్లింగ్ చేపట్టాలని, ఢిల్లీ తరహా వ్యర్థాల నిర్వహణ విధానాలను ఇక్కడ అమలు చేసేలా చర్యలు తీసుకుంటానని కేంద్ర మంత్రి హామీ ఇచ్చినట్లు ఈటల తెలిపారు. ఈ సమస్యపై గతంలో కేసు వేసిన ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి, అధికారంలోకి వచ్చినా ప్రజల రాత మారలేదని ఆయన విమర్శించారు. మరోవైపు, కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని తెలంగాణ బీజేపీ ఎంపీల బృందంతో కలిసి కలిసినట్లు ఈటల రాజేందర్ చెప్పారు. కొంపల్లి, ఉప్పల్ ఫ్లైఓవర్ల నిర్మాణం ఆలస్యం కావడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని, వెంటనే వాటిని పూర్తి చేయడంతో పాటు అధ్వాన్నంగా ఉన్న సర్వీస్ రోడ్లను బాగు చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

# డిగ్రీ ప్రవేశాలకు మరో అవకాశం

**-- ప్రిన్సిపల్ డాక్టర్ డి.రాజు**

**తొలి సమయం; కేసముద్రం/ (మహబూబాబాద్), ఆగస్టు 5:**

కేసముద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్య నభ్యసించేందు విద్యార్థులకు ప్రభుత్వం మరో అవకాశం ఇచ్చిందని ప్రిన్సిపల్ డా.డి రాజు అన్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థిని విద్యార్థులు ఉన్నత విద్య నభ్యసించేందు మంచి తరుణమని దీన్నీ విద్యార్థులు ఆగస్టు 6 నుండి 11 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కళాశాల దోస్త్ కోడ్:2673 ద్వారా కేసముద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ పొందాలని కళాశాల ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# నేటి నుండి 'బద్లావ్ జరూరి హై' నినాదంతో ప్రజాచైతన్య యాత్రలు

**సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా**



**తొలిసమయం, పాల్వంచ, ఆగస్టు 5**

: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నేటి నుంచి వారం రోజుల పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా 'బద్లావ్ జరూరి హై -- మార్పు కావాలి' నినాదంతో ప్రజాచైతన్య యాత్రలు నిర్వహించనున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా తెలిపారు. బుధవారం పాల్వంచలోని చంద్ర రాజేశ్వరరావు భవన్‌లో జరిగిన సీపీఐ పట్టణ విస్తృత కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, నిరుద్యోగం, రైతులకు కనీస మద్దతు ధర చట్టబద్ధత లేకపోవడం, కార్మిక హక్కుల హరణ, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో జాప్యం వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. భద్రాద్రి జిల్లాలో పోడు భూములకు పట్టాలు, సీతారామ ప్రాజెక్టు జలాల పంపిణీ, కేటీపీఎస్‌లో 800 మెగావాట్ల సామర్థ్యం గల రెండు కొత్త యూనిట్ల ఏర్పాటు, అసంఘటిత కార్మికులకు భద్రత, భూ నిర్వాసితులకు సమగ్ర పరిహారం వంటి డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించే ప్రజాచైతన్య యాత్రలను పార్టీ శ్రేణులు, ప్రజలు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, మేయర్ మూడ్ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా సమితి సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ దుష్ట పూజలను తిప్పికొట్టేందుకే నాగార్జున సాగర్‌లో జలయజ్ఞం: ఎంపీ మల్లు రవి

బీఆర్ఎస్ నాయకుల దుష్ట పూజల వినాశకర ప్రభావం నుంచి తెలంగాణను కాపాడుకోవడానికి, రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని ప్రభుత్వం తరఫున నాగార్జున సాగర్ వద్ద ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలోని భారీ ఎత్తున జలయజ్ఞం నిర్వహించనున్నట్లుగా కాంగ్రెస్ తెలంగాణ ఎంపీల ఫోరం కన్వీనర్, నాగర్ కర్నూల్ ఎంపీ, మల్లు రవి చెప్పారు. ఈ నెల చివరి వారంలో గానీ, వచ్చే నెల రెండవ వారంలో గానీ ఈ యాగాన్ని నిర్వహిస్తామని, ఈ జలయజ్ఞం విజయవంతం కావాలని వర్షాలు బాగా రావాలని, ప్రజలకి ఇబ్బందులు లేకుండా ఉండాలని వరుణ దేవుడిని వేడుకుంటామని ఆయన చెప్పారు. బుధవారం న్యూఢిల్లీ తెలంగాణ భవన్ లో మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ తో కలిసి మల్లు రవి మీడియా సమావేశంలో మాట్లాడారు. గత రెండు రోజుల నుంచి తెలంగాణలో హరీశ్‌రావు అఘోరాల ద్వారా ప్రత్యేక దేవాలయం కెళ్ళి క్షుద్రపూజలు చేశారని, ఆ క్షుద్ర పూజల వల్ల తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు పడకుండా, మంచి నీళ్లు, ఇరిగేషన్ వాటర్ కి ఇబ్బంది పడి ప్రజలంతా ప్రభుత్వానికి వ్యతిరేకం కావాలని పూజలు చేసినట్టుగా మీడియాల్లో పెద్ద ఎత్తున వస్తోందన్నారు. తెలంగాణ ప్రజలకి ఇబ్బంది కలిగించాలనే ఆలోచనతోనే తమిళనాడులో తిరుచ్చి తో పాటు కర్ణాటకలో శివమొగ్గ లోని అఘోరా ఆలయాల్లో హరీశ్ రావు క్షుద్రపూజలు చేశారని, ఆయన అక్కడికి వెళ్లి వచ్చినట్లు ఆధారాలు చూపడానికి పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సిద్ధంగా ఉన్నారని మల్లు రవి తెలిపారు.క్షుద్రపూజల ద్వారా ప్రజలకు వర్షాలు లేకుండా కరువు వచ్చి ఇబ్బంది పడాలనే అంతటి క్షుద్ర ఆలోచన దేశంలో ఇప్పటి వరకు ఎవరూ చేయలేదని, ఈ పూజలు నిజంగా జరుగుతాయో జరగవో గానీ, ఆ పూజల ఆలోచనా విధానం ఎంతటి క్రూరంగా ఉందో ప్రజలు అర్థం చేసుకోవాలని మల్లు రవి అన్నారు. అది అబద్ధమని హరీశ్ రావు అంటే బహిరంగంగా ప్రెస్ మీట్ పెట్టి ప్రజల ముందు నిరూపించుకోవాలని, లేదంటే, క్షుద్రపూజలు నిజమేనని అంగీకరించి తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

# గట్టు-గద్వాల హైవేపై వెహికిల్ అండర్ పాస్ నిర్మించండి.. కేంద్ర మంత్రికి ఎంపీ డీకే.అరుణ వినతి

గట్టు-గద్వాల ప్రధాన రహదారిపై వెహికల్ అండర్‌పాస్ (వీయూపీ) నిర్మించాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ఎంపీ డీకే.అరుణ విన్నవించారు. బుధవారం ఢిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో జరిగిన భేటీలో జోగులాంబ గద్వాల జిల్లా గట్టు-రాయపురం పరిసర గ్రామాల ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి ఎంపీ డీకే.అరుణ తీసుకెళ్లారు. ఆ ప్రాంతంలో వెహికిల్ అండర్ పాస్ నిర్మాణ అవశ్యకతను వివరించారు. జోగులాంబ గద్వాల జిల్లాలో సోలాపూర్-కర్నూలు-చెన్నై గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణంతో గట్టు, రాయపురం మరియు చుట్టుపక్కల గ్రామల ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న రవాణా ఇబ్బందులను పరిష్కరించాలని అరుణ కోరారు. జోగులాంబ గద్వాల జిల్లాలో నిర్మిస్తున్న ఆరు లేన్ల సోలాపూర్-కర్నూలు-చెన్నై గ్రీన్‌ఫీల్డ్ హైవే ద్వారా ప్రస్తుతం ఉన్న గట్టు - కేటీ దొడ్డి, గద్వాల జిల్లా ప్రధాన రహదారిని కిలోమీటర్ 214o100 వద్ద దాటుకుంటూ వెళ్తోందని తెలిపారు.

గట్టు-గద్వాల రోడ్డు ఈ ప్రాంత ప్రజలకు అత్యంత కీలకమైన రవాణా,ప్రయాణ మార్గమని, ప్రధాన రహదారి అయిన గట్టు-గద్వాల రోడ్డుపై వెహికల్ అండర్‌పాస్ (వీయూపీ) నిర్మించాల్సి ఉండగా, కేవలం ఒక సాధారణ విలేజ్ రోడ్డు (గ్రామీణ రహదారి) పై మాత్రమే అండర్‌పాస్ నిర్మించి, ప్రధాన రహదారిని మూసివేశారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డును మూసివేయడం వల్ల భారీ వాహనాలు, ఇతర ట్రాఫిక్ దాదాపు 200 మీటర్ల దూరంలో ఉన్న చిన్న గ్రామీణ రహదారి గుండా వెళ్లాల్సి వస్తోందని, దీనివల్ల స్థానిక ప్రజలు, వందలాది మంది రైతులు తమ పొలాలకు వెళ్లడానికి అదనంగా 300 మీటర్లకు పైగా కాలినడకన ప్రయాణించాల్సి వస్తోందని కేంద్ర మంత్రికి వివరించారు. గట్టు- రాయపురం ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా ప్రధాన రహదారిపై వెహికిల్ అండర్ పాస్ నిర్మాణం కోసం ఎంపీ డీకే అరుణ ఇచ్చిన వినతికి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించారు.

కర్ణాటక రాష్ట్రం యాదగిరి జిల్లా కడెచుర్-బడియాల్ పారిశ్రామిక ప్రాంతంలోని సీఐఎల్ ల్యాబరేటరీస్ ప్రైవేట్ కంపెనీలో జరిగిన కెమికల్ లీకేజీ ప్రమాదంపై ఎంపీ డీకే అరుణ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో తెలంగాణకు చెందిన గణేష్, మధ్యప్రదేశ్ కు చెందిన విక్రమ్ సింగ్, సంజయ్ సింగ్ లు మరణించడం బాధాకరమని మృతుల కుటుంబాలకు ఎంపీ డీకే అరుణ సానుభూతి తెలిపారు. ప్రమాదంలో మరణించిన మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలోని నారాయణపేట జిల్లా కృష్ణా మండలం అలంపల్లి గ్రామ వాసి కట్ల గణేష్, మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మరో ఇద్దరు విక్రమ్ సింగ్, సంజయ్ సింగ్ కుటుంబానికి న్యాయం చేయాలని, ఆంధ్రప్రదేశ్ కి చెందిన మరో ఇద్దరు యువకులకు మెరుగైన వైద్యం అందించాలని కర్ణాటక రాష్ట్రం యాదగిరి జిల్లా కలెక్టర్, ఎస్పీ లతో మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ ఫోన్లో మాట్లాడారు. ప్రమాదంలో మరణించి కుటుంబాలకు, గాయపడిన వారికి కంపెనీ యాజమాన్యం అండగా నిలబడి నష్టపరిహారం అందించాలని, కార్మిక భీమాతో పాటు,ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎక్స్గ్రేషియా ప్రకటించాలని అన్నారు.

PUBLICATIONS AND PRINTERING BY VEMULA AYODHYA RAMULU, H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506101, TELTEL NO 12283, PHONE NUMBER 9000689544...